పొడల-పొడల గట్లమీన-
పొడి-నాది సందమామ

బొద్దుల్లచ్చికాముని పదం పాట గునుగుతాంది. నిజంగానే పొడల పొడలగట్లమీన జల్లదంత సందమామ పొడిసిండు. గప్పుడే పసుపటి ఏ నెల ఎక్క సూరిడుదాగున్నడు. ఎక్కబడ్డ పసురాలు పూళ్ళె కొత్తన్నయ్. ఊరపిస్కెలు కిస—కిస అంటన్నె' లచ్చి పొయ్యిమీని కుండ తీస్కోని తానం పోసుకుంటాంది. "గడపపోశి పొద్దుగూకంగనె వత్తనని సెప్పింది. నాలుగు పానాదుల కాడ కూకొని నా కోసరం సూత్తంటది. ఎంత ఏగిరం పోదామన్న గీయాల్నె పాయె అనుకుంటాంది. లచ్చి యాపు మీని యెన్నీల పడ్తాంది. దబదబా తానం పోసుకొని తెల్ల సీరె కట్టుకుంటాంది. సీరె సింగులు బొడ్లో జొర్ర కొట్టి జారు పోసింది. చిమ్నీ ముట్టించి మొగురాన్కి పెట్టి జల్దీ-జల్దీ బువ్వతిని ముంగటిక నడుత్తాంది.

"మా యిల్లమె బువ్వతిని యాడ్కిపోతన్నవె" అడ్గుతోంది బొద్దుల బుచ్చి.

"కాముడాడ పోతన్న గడపపోశితోని" అనుకుంటనె దనా దనా నడుతాంది.

దూరం పోయినంక సప్పట్లిన బడినై. లచ్చి పాపం ఆగ్గెల కొచ్చింది. ఆడుదాంకపోయి గుంపుల కలిసింది. ఎవ్వలేమంటలేరు. సప్పట్లు కొట్టుకుంట వాళ్ళతోని పాడ్తాంది.

ఆడ-ఆడ దిరిగి యావ సెట్టుకాడి మైసయ్య పాన్‌డబ్బా కిచ్చి పాడుతాండ్రు. "వాడు నవ్వుకుంట ఎందెందో అంటండు. అటుసేసి ఇటుసేసి మూడు పదాలు పాడిచ్చుకున్నడు. తలా ఒకటి తమలపాకు కట్టిచ్చిండు. పోతాం పెజరసైసరాదె అంటాండు. బట్టెబాజి లంబిడ కొడుకు బిచ్చమడుక్కుంటాంటె బద్మాసి లంజెలనుకున్నడు. అనుకుంటంది లచ్చి.

ఆడినుంచొచ్చి రాయిసెట్టు కింద నిలబడి కోమటి ఈరయ్య యింటి ముంగిల సప్పట్లు కొట్టుకుంటు పదం శురుపెట్టిండ్లు కోమటోడు భవంతి సుట్టు పడారిగోడ పెట్టించి. పాటకులు పెట్టించిండు. పాటకుల దగ్గెర ఎత్తు గద్దెలు కట్టించిండు. గద్దె మీన కూకొని పుట్నాలు బుక్కుతాండు; బుక్కుకుంట పాట ఇంటాండు.

మొగులు మీన సందమామ మెల్ల మెల్లంగ నడుత్తాండు. రాయిసెట్టు సందుల పూవోల్గె మాసి పోద్ది ఈరయ్య అనుకున్నాడు.

బొద్దుల్లచ్చి తమలపాకు నములుతాంది. నములుకుంటా పూంచుతాంది తమలపాకు పెదాలతోని పాడ్తాంది.

ఓలి-వోలీల రంగ వోలి.
చమ కేలిల వోలి.
ఓలి పండుగొచ్చి నాదె వోలి.
చమకేలిల వోలి

లచ్చి వోలిపదం పాడ్తాంది. కొట్టోని మనసు క్యాలి తప్పి వోలి ఆడ్తాంది లచ్చి ఈడ్కి వచ్చినంకనె పూరికి అందె మొచ్చింది. కాముని పున్నానికి యెల్గాచ్చింది. కాముని పదం పాటలకు పానమచ్చింది. తమలపాకులకు ఎరుపచ్చింది. కోమటోని ముఖంల కలచ్చింది.

సెట్టు - సెట్టు తిరిగినాడె వోలి-
చమకేలిల వోలి.

కోమటోడు రాయిసెట్టు కింది సీకట్ని సూత్తండు. సీకట్ల లచ్చి కాళ్ళ మట్టెలు తెల్లంగ యెలుగుతన్నయ్

గోగు పూలు తెచ్చినాడె వోలి-
చమకేలిల వోలి.

*వసంతా గమనం సందర్భంగా పాటక ప్రజలు కాముని పూర్ణిమనాడు జరిపే కామదహనం కార్యక్రమం ఎలా సాగుతుందో తెలుసుకోండి.*

"యేగి రంగనేరా యియ్యాల్నె పున్నం. ఆఖరి దినం మగబాడకావులు లొల్లి పేత్తరు" యాదిసేసింది బుచ్చి.

యియాల్నె ఆఖరి దినమట - ఆడ ఈడ అడుక్కోని కామునిమంట సూసి దబ-దబా అచ్చెయాలె. కావలికి పోయినోదొచ్చేత్తడు. ఏందోగాని వాడు నేనొచ్చేదంక నిద్రపోడు. గందుకె బెంగటిల్లి నన్ను మార్కనము తెచ్చుకున్నడు. ఎన్కటి పెండ్లాం పటేల్ దగ్గర పన్నదని యిడుపు కాయితాలు రాసుకొని అటెన్క నన్ను తెచ్చుకున్నడు. యియ్యాల పోశమ్మ పున్యాన కుంచెడు వడ్లు గిత్తె వానికి ఐతారం నాడు కమీజు కుట్టత్తా. ఎప్పుడు చినిగిన బనీనుతోని తిరుగుతాండు. అన్నెం ఇచ్చిన ఆవు ర్యాగ అమ్ముకోరాంటె ఇనడు. ఎప్పుడుబతుక్కే దాన్కి లెంక బెడుతడు. అనుకుంట తొవ్వ పొడుగూత పోయింది.

నాలుగు పానాదుల కాడ కరెంటు బుగ్గ ఎలుగుతాంది. ఎవ్వలు కనబడతలేరు. దూరంగ పాట ఇనత్తాంది. లచ్చి సందుల బడి దనదన నడ్తాంది మాలిపటేలింటికాడ మాదిగ పోరగాళ్ళు జాజిఆడుకుంటాండ్రు. అనంగనె జల్దీ-జల్దీ నడుత్తాంది. కొంచెం నుంచి ఎన్నీల తెల్లంగ పడ్తాంది. తప్ప - తప్ప సప్పట్లు పడుత్తనయి తుప్ప - తుప్ప తుంపిర్లు సడ్తన్నయి. కోమటోడు కొసరి-కొసరి సూత్తండు. ఆడోళ్ళు వొత్తి-వొత్తి పాడుతాండ్రు.

కోమటోడు ఎవత్ని సూడడు. బుద్ధి పుట్టి ఏ పోరిసన్న సూత్తె ముందుగాల్ల ముఖం సూత్తడు. మజ్జెల నడుము సూత్తడు. అటెన్క కాళ్ళు సూత్తడు. ఆఖరికి జారబోసిన సీర సింగులు సూత్తడు వొట్టిగ సూత్తడెకాని ఏదాంతోని మాట్లాడడు. తన పెండ్లం సుక్కవ్వను తప్పించి ఎవత్ని తాకడు బొద్దుల్లచ్చిని సూసిన కోమటోని కండ్లు సందమామంతై నాయ్. మొన్ననే లగ్గమై ఈడికొచ్చిన లచ్చిని సూత్తాంటె కోమటోని మనసు జివ-జివాంటాంది. మొన్నంటే మొన్ననే గడుపపోశి దుకాణానికి సింతపండు కోసరమచ్చింది. పైకం తీస్కోని సింతపండు పెడితే నవ్వులాడుకుంటు కొసిరింది. కొసిరితె కొసిరింది. కొసిరినందుకు తులం లుకుసానొచ్చింది. అదే బొద్దుల్లచ్చి కొసిరితె మంచిగుండు. తెల్ల బెల్లంగడ్డ నోట్ల ఏత్తె బర్పోల్గె కరిగి పోద్ది పెదాలమీద ముద్దు పెట్టుకుంటే మల్లె

గోగుపూలు పుడకబెడ్తాంటె ఎల్లిన ఎర్ర రంగోల్గె లచ్చి పెదాలు తమలపాకుతోని ఎర్రబడ్తన్నయి.

లచ్చి ఎత్తుగున్నది. ఎర్రంగున్నది. సేతులు కలిపి సప్పట్లు కొడతాంటె రెక్కల కండలు కదల్తన్నయ్. కొవ్వెక్కిన కాళ్ళ పిక్కలు నిగనిగలాడ్తన్నయి. కోమటోని మనసుల గుబులు పొత్తాంది. మొన్ననె సుక్కవ్వ నీళ్ళాడబోయింది. అది పోయిన కాడికెల్లి పెయ్యంత కిత కిత పెడ్తాంది. పాట మారుతాంది. సప్పట్లు మార్తన్నయి. లచ్చి పెదాల రంగు మార్తాంది.

తెల్లగుర్ర మెక్కినాడు
సేత కల్లెం పట్టినాడు
మీసాలు మెలివేసెనె మా సావుకారి.

లచ్చి తెల్ల గుర్రమోల్గె కనబడుతాంది. లచ్చి కొంగు కల్లెమోల్గె కనబడుతాంది. మీసాలు లేకున్న మెలివేయాలనిపితాంది. సావుకారి. మా సావుకారి. నీ సావుకారి అనాలని పిత్తాంది లచ్చి తమలపాకు పెదాలు దొరోరి శరబాతోల్గే ఎర్రంగ సిక్కబడుతాంది.

తెల్లసీర కట్టుకోని
మల్లెపూలు పెట్టుకోని

# కామిని - మంటలు

- అపూర్వ





స్పెన్సర్ కంపెనీవారు విడుదల చేస్తున్న •77 పానీయం• ను తమిళనాడు ఆర్థిక మంత్రి శ్రీ మనోహరన్ నుంచి స్వీకరిస్తున్న రాష్ట్ర గవర్నర్ శ్రీ ప్రభుదాస్ పట్వారి

ముసి ముసిగా నవ్వుతాందో సుక్కవ్వ. నీ యవ్వ! గీ లఫంగి ముండలకు నా పింఢ్లం ఎందుకు యాదికొచ్చిందో సము జయితలే. తెల్లసీర కట్టుకున్నది లచ్చి. మల్లెపూలు పెట్టుకోలె. పడారి పాటకుల మీన పాకిన తీగెకు బొచ్చెడు న్నయి. పెట్టుకోమంటె పెట్టుకుంటదో? దీనవ్వ! ఇది మార్మాన మచ్చిన ఇంకా సిగ్గుపడ్తాంది ఎవడో జులుము సేత్తన్నట్టు ఎన్కెన్క వుంటాంది. బేమాంది అనుకున్నడు.



ఎన్నీల ఇంకింత ఎలిగింది. లచ్చి తమల పాకు పెదాలు ఇంకింత ఎర్రబడినై. సంద మామ సిన్నగైండు. లచ్చి పదం పాట మెల్లంగ పాడుతాంది. మొస పోత్తాంటె రొమ్ములెగు ర్తన్నయి రొమ్ముమీన గంటె పుత్తెబిల్ల లెగు ర్తన్నయి. సేతుల గాజులు గల గల మంటున్నయి. కాళ్ళ మట్టెలు తల తలాంటన్నయ్. సావుకారి గుండె దడ దడాంటాంది.

"ఏం సావుకారి గట్లసూ త్తవేంది పావుల నేవులు పారేయ్. నీదేం ఖర్చవుద్ది. ఎంత సేపు పాడిచ్చుకుంటవ్" గడిపె పోశి అడ్గింది.

"గిసొంటి పాటలు పాడితే ఎవల్లి త్తరె మీకు.పసందు పాట పాడేదనక నేనియ్యను పోన్లి" అన్నడు.

"గట్లంటెట్ల సావుకారి ఏం పాట పాడాల్నో సెప్పు."

"నీ కెరుకలేదా మంచిది పాడుంర్రి"
మల్లె సెట్టు కింది కెల్లి మదన-నా వయారి
పోయేవారు ఎవాలయ్యా మదన- నా
వయారి.

"గట్ల పాడల్నే ఏంఉంటియొ పాడితే ఎట్లనె. గా లచ్చి ఆడాడ్నె వుంటాంది ముంగటి కొచ్చి పాడరాదె. నువు పాడ్తాన్న వని గింతసేపు కూకున్నగని. లేకుంటె ఎప్పుడొ దరవాజులు బడాయించుకొని పడు కొందును." ఈరయ్య కొర కొర సూసు కుంటున్నడు.

లచ్చి సిగ్గుతోని తమలపాకు పెదాలోగ్గె చెంపలు గుడ్క ఎర్రబడ్డయ్. కొంగు యాడున్నదొ పున్క సూసుకొని ఎంటనె సదురుకున్నది. గప్పటికే అద్దమ రాత్రి అయింది.

"ఒసీ లచ్చి ముంగటి కచ్చి పాడ రాదె. సావుకారి ముచ్చటపడుతాండు. పుక్యాక నికి పాడుతున్నమా ఏంది అర్దనేవులిచ్చే దనుక ఎల్లం" అన్నది పోశి.

లచ్చి ముంగటి కొత్తాంటె నడుం వుయ్యాల లూగుతాంది. ఇంతట్ల పోశి పదం అందుకున్నది. ఇంత వరదాక పాడించు కొని ఇంకేందొ యాల్లపాల్ల లేకుండ అను కున్నది లచ్చి.

మల్లెపూలు తెచ్చినాడె మదన —
నా వయారి
జడలోన పెట్టినాడె మదన - నా వయారి

కోమటి ఈరయ్యకు పాట యినబడ్త లేదు. లచ్చి తమలపాకు నమల్తాంటె పెదాలు దొండ పండోగ్గే ఎర్రగ కనబడ్త న్నయి.

ఈరయ్య పోశియ్యని సైగసేసి పిలి సిండు. ఏంఉంటో గుస గుస లాడిండు. అదేందో అడ్గుతాంది. బొడ్లొకెల్లి తీసి

ఏంటియొ ఇచ్చిండు. పక్కేనా అన్నట్టు తలకాయె వూపిండు. పోశి నవ్వుతాంది. దాని ముఖం నవ్వుతాంది.

"లచ్చి సావుకారి పై సలి త్తడు తీసికొని రాయె. మేమిక్కడ్నె వుంటం" అని వంపింది పోశి.

సావుకారి యింట్లకి నడిసిండు ఎన్కనె లచ్చి నడిసింది. లోపలికి పోంగనె దరవాజు బడాయించిండు. లచ్చికి ఏమి సమజ్ కాలె. సెయి పట్టుకున్నడు - ఇంకా దానికి సమజ్ కాలె గగ్గరికి గుంజిండు. గప్పటికి సమజై తుపుక్కన తమలపాకు వుంచింది. దాని రంగు పనుమటి సూర్యు నోల్గె ఎర్రంగున్నది. అయినా పాపం కోమటోడు సముజాయించిండు.


మామూలు పౌడర్లతో శుభ్ర పరుస్తే
అసహ్యమైన గీతలు పడవచ్చు



# తళతళతప్ప విమ్ ఏదీ మిగల్చదు

**దీనిలో శుభ్రపరిచే శక్తి 50% అదనంగా ఉంది.**

ఏ యితర శుభ్రపరిచే పౌడర్లకన్నా విమ్‌లో డిటర్జంట్ ఎక్కువగా ఉంది. అందుకే శుభ్రపరిచే దీని అదనపు శక్తి, తక్షణమే జిడ్డునూ, మరకలనూ పూర్తిగా తొలగిస్తుంది. పౌడర్ యొక్క మరకలు ఏమాత్రం మిగిలిపోవు.
అంతేగాకుండా, ఇది మెత్తని పౌడర్ కావడం వలన చక్కగా, గీతలు పడకుండా శుభ్రపరుస్తుంది, దేనినైనా సరే తళతళ మెరిసేలా శుభ్రపరుస్తుంది విమ్!




**ఈ ప్యాక్ కొన్నప్పుడు మీకు 25% కన్నఎక్కువ ఆదా**

ఈ హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన 600 గ్రాములు మరియు 2.5 కె.జి. ప్యాక్‌లలోనే దొరుకుతుంది. విడిగా మాత్రం అమ్మబడదు.

లింటాస్-V.56-203 TL

మొత్తం 38
గల నమూనా

# ఈ సంవత్సరపు బంపర్ ఆఫర్

| | | | |
|---|---|---|---|
| 8 | 13 | 6 | 11 |
| 17 | 2 | 15 | 4 |
| 10 | 9 | 12 | 7 |
| 3 | 14 | 5 | 16 |

(ట్రాన్సిస్టర్ల అమ్మకము పెంచుట కొరకు పథకం)

మొదటి బహుమతి :. మొత్తం సొల్యూషన్ సరియైనది అయినచో ఒక వెయ్యి నగదు. రెండవ బహుమతి : పై మూడు అడ్డ వరుసలు సరియైనవి అయినచో అయిదు వందలు నగదు. మూడవ బహుమతి : సోని సూపర్ డీలక్స 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ 250 లేదా ఎక్కువ ఎంట్రీదారులకు ధర : 270/-లో సగం ధరపై.

నిబంధనలు : 1. ఖాళీ కాగితముపై 3 నుండి 18 వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి ఎటుకూడినా మొత్తం 42 వచ్చునట్లు వేయాలి. 2. సీల్డుసొల్యూషన్ మా కార్యాలయం నందుంచబడినది. అది ఎమ్. డి.చే స్వయంగా తెరువబడును. 3. ఈ పోటీకి ఎంట్రీ ఫీజు లేనందువల్ల మొదటి మరియు రెండవ బహుమతులు మా సీల్డు సొల్యూషన్‌తో సరిపోయినప్పుడు మాత్రమే ఇవ్వబడును. అట్లు లేనియెడల మొదటి రెండవ బహుమతులుండవు. 4. మూడవ బహుమతి గెలుపొందినవారికి పోస్టేజి,ప్యాకింగ్ ఇన్సూరెన్సు లెదర్ కేస్ ఖర్చులు మొదలయినవి ఖర్చులుచెల్లించాలి. మూడవ బహుమతి గెలుపొందినవారికి నగదు బహుమతులుండవు. 5. ఒక ఎంట్రీదారుడు ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 6. ఏదేని వివాదములుఆలీఘర్ సివిల్ కోర్టునందు మాత్రమే 7. మీఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపాలి.

ముగింపు తేదీ: 24-4-78 ఫలితం : 26-4-78

MAYUR TRADERS (AJS-42) P. B. 95, ALIGARH-.

"గులాబ్దాన్ని పట్టుకొని గిసొంటి మోరు దోపు పని సేత్తవుర" గుర్రుగా సూసింది.

"గసొంటి దానివి గీడికెందు కొచ్చినవె" సమజ్‌గాక అడ్గిండు.

"నా పెనిమిటి కెరుకైతె నన్నిడిసి పెడ్తడు ఇడు."

అయినా కోమటోడు గుంజులాడిండు. అది గూడా గుంజుకులాడ్తాంది.

"బాంచన్ కాలు మొక్కుత యిడిచి పెట్టుండ్లి" బతిములాడంది.

"బాంచోత్ నప్పుడు సేకు" ఉరిమి సూసిండు.

అవుతల కోలాట మాదెమగాళ్ళ గుంపొచ్చింది. ఆడినుంచి ఆ డోల్లంత జాడ-పత్తలేకుండ పోయిండ్లు.

లోపల లచ్చి జారబోసిన సీర కిందికి జారింది - అది మొత్తుకుంటాంది. ఒర్రుతాంది, ఆగమాగ మైతాంది. అవుతల కోలాటమోల్లు మొత్తుకుంటాండ్రు - ఒర్రుతాండ్రు. లచ్చి బొబ్బలు కోలాటంల కలిసి పోయినై.

ఆడనె బోకె రాజు
ఈడనె బోకె రాజు
నింబోలు సీరె మీన
ఇందెలు పొందేనె రాజు.

దిబ దిబా ఎగురుతాండ్రు. ఈలలు కొటుతాండ్రు. పదం పాడుతాండ్రు.

ఇరిగిన యిప్పకాడ.

పగిలిన బండకాడ
ఇచ్చిన రూపాలన్నీ
తెల్లగోలే రాజు.

లచ్చి గుండె బగబగ మండుతాంది. రాయిసెట్టు కింద కాముని మంటలు బగ-బగ మండుతాన్నయి.

అల్లల్ల నేరడి అల్లో,నేరడి
నేరల్లో అల్ల నేరల్లో
నేరేడి సెట్టుకింద సల్లని సెలిమె
నేరల్లో అల్ల నేరల్లో.

కోమటోని ఇంటి ముంగిల రాయిసెట్టు గడి ముంగల మంట పెట్టుకుని నిలబడ్డ మస్కరోనోలె, నల్లంగ అగ్గబడుతాంది. కోలాటం కతం కాంగనె గడబిడ కమ్మైంది. చిమ్మట్లు పూపిరి పట్టి ఏడుత్తన్నయ్. కోమటోని ఆకలి సల్లారింది. లచ్చి లేచి గక్కన్నేవున్న కత్తిపీట తీసి. వాని మీని కిసిరింది. అది ఆయింత వాని కడుపును సీరి కింద పడ్డది. బొద్దుల్లచ్చి పెదాలు నేరేడు పండోలే నల్లబడినై. వాని కడుపుల నుంచి ఎల్లిన్న రత్తం కాముని మంట లోలె. లచ్చి పూంచిన తమలపాకోలే ఎర్రంగున్నది. ★

ఐటెక్స్ - మాట్ ఫినిష్ తిలకము
నాణ్యతను పరిశోధించి
వ్యత్యాసమును చూడండి

ఐటెక్సు మాట్ ఫినిష్ (EYETEX MATT FINISH) తిలకము మీ మృదువైన చర్మమునకు సరియైనది. మీ అందమును ప్రజ్వలింపజేయును. అనేకమైన మంచి రంగులలో, చర్మమునకు హాని కలగని మంచి సువాసన ద్రవ్యములతో జేయబడినది.

ఇది ఔషధములు మరియు అలంకార వస్తువుల యాక్టు మరియు రూల్స ప్రకారము - విజ్ఞాన పూర్వకముగా తయారుచేయబడినది

ఒక్కొక్క ట్యూబులోను 50% ఎక్కువ తిలకము అదే ధరకు దొరకుటచే చాల పొదుపైనది.







33 సంవత్సరముల
అనుభవము వేరు విధముగ
వుండుటకు వీలులేదు.

ARAVIND LABORATORIES MADRAS-600 033